

## శ్రీ సత్యసాయి గ్రామర్ హై స్కూల్‌లో
# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:** శ్రీ సత్య సాయి గ్రామర్హై పాఠశాలలో క్రిస్మస్ సందర్భంగా ఒక ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించబడింది. ఈ వేడుకలో విద్యార్థులు క్రిస్మస్ యొక్క నిజమైన స్ఫూర్తిని కరోల్స్, ప్రదర్శనలు, పండుగ సందర్భాన్ని గుర్తుచేసుకోవడానికి ఆనందకరమైన కార్యకలాపాల శ్రేణి రూపంలో ప్రదర్శించారు. యేసు జననం, ప్రేమ, వినయం, భాగస్వామ్యం యొక్క సందేశాన్ని వర్ణించే సాంప్రదాయ క్రిస్మస్ నాటకాన్ని విద్యార్థులు గొప్పగా ప్రదర్శించారు. శ్రీ సత్య సాయి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలో భాగంగా విద్యార్థులలో ప్రేమ, కరుణ, ఐక్యత యొక్క భావాన్ని పెంపొందించడం జరిగింది. ఈ సీజన్ యొక్క నిజమైన సారాంశాన్ని వారికి బోధించడంలో ముందున్నారు. ఈ కార్యక్రమం సామరస్యాన్ని ప్రోత్సహించడానికి, ఆనంద వాతావరణాన్ని వ్యాప్తి చేయడానికి ఒక అవకాశంగా కూడా పనిచేశారు. ప్రిన్సిపాల్స్ డాక్టర్ అరుణ్ మోనీ, స్నేహలత, సిబ్బంది, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



## నూతన సర్పంచుల ఆధ్వర్యంలో
# అభివృద్ధి పనులు ముమ్మరం

**ఆళ్లపల్లి, రాజముద్ర న్యూస్:** ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామపంచాయతీలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ సుతారి రమాదేవి, ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్‌ల ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నికల అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా పాలకవర్గం ముందడుగు వేసింది. గ్రామ ప్రజల సౌకర్యం, భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రధాన వీధులతో పాటు అంతర్గత వీధుల్లోనూ నూతన వీధి దీపాల ఏర్పాటు పనులను చేపట్టారు. రాత్రి వేళల్లో వెలుతురు సమస్య కారణంగా ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోయాయని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పడిగ సమ్మయ్య మాజీ ఎంపీటీసీ పాల్గొని మాట్లాడుతూ, నూతన సర్పంచులు బాధ్యతలు చేపట్టిన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా సమిష్టి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుతారి రమాదేవి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, వీధి దీపాలు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి వీధిలో వెలుతురు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులపై గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.




## ఫార్చున్ గ్రీన్ హెూమ్స్ నాలాపై
# ఆర్‌సిసి స్లాబ్ అనుమతిపై అనుమానాలు

**పటాన్ చెరువు రాజముద్ర న్యూస్ :** రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామంలోని మిస్సర్స్ ఫార్చ్యూన్ గ్రీన్ హెూమ్స్ అపార్ట్మెంట్ కు మేళ్లచెరువు మిగులునాలపై యొక్క ప్రస్తుత నాలాపై ఆర్ సి సి స్లాబ్ వేయడానికి సంగారెడ్డి ఇరిగేషన్ అధికారులు అనుమతి మంజూరు చేశారు. ఫార్చ్యూన్ గ్రీన్ హెూమ్స్ పేరుతో ఉన్న అపార్ట్మెంట్ వారి సొంత ఖర్చులతో ఈ స్లాబ్ వేసుకోవడానికి జిల్లా ఇరిగేషన్ అధికారులు 31.5.2025న అనుమతి ఇవ్వడం జరిగింది. అయితే ఈ నిర్మాణ పనులలో స్పష్టమైన కొలతలు ఇవ్వకుండా అనుమతి ఇవ్వడాన్ని స్థానిక మాజీ సాగినీటి సంఘం చైర్మన్ వడ్డే నరసింహులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు.



## వికారాబాద్ జిల్లా కలెక్టర్‌ను
# సన్మానించిన డీఎంహెచ్‌ఓ స్వర్ణకుమారి

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు డిప్యూటీ సెక్రటరీగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించిన సందర్భంగా వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి బుధవారం కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ డెమో శ్రీనివాస్, మహేష్ కుమార్ ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి
# శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా వీడుకోలు




**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** గత సంవత్సరం నుండి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా వికారాబాద్ జిల్లా కోర్ట్ లో సేవాలాందించి ఒక సంచలనం సృష్టించిన సున్నం శ్రీనివాస్ రెడ్డి జ్యూడిషల్ అకాడమీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయవాదుల సంఘం సంయుక్త కార్యదర్శి పి ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో ఆయనకు ఘనంగా సన్మానిస్తూ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కోర్టును న్యాయవాదులను ఎన్నడూ మర్చిపోలేనని అదేవిధంగా జిల్లా న్యాయవాదుల సహకారం చాలా అమోఘం అద్భుతంగా డిస్పోజల్ కి సహకరించినారు. కార్యక్రమం లో జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్ర కిషోర్, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వైష్ణవి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వికారాబాద్ నరసింహా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ తాండూర్ నరేందర్, సీనియర్ న్యాయవాదులు పరమానంద రావు, కమల్ రెడ్డి, చౌదరి, యాదవ్ రెడ్డీ, లవకుమార్, గోపాల్ రెడ్డీ, సంపూర్ణ ఆనంద్, అశోక్ కుమార్, జనార్దన్ రెడ్డీ, వసుంధర, సాయికుమార్, యాసీన్ కురేసి, పూజ, అనంతయ్య, సుధాకర్ రెడ్డీ, జీపీ శ్రీనివాస్ రావు, శుభప్రద్, టి. వెంకటేష్ పాల్గొన్నారు.

# శాంతి ప్రేమ ఐక్యతే క్రిస్మస్ సందేశం



**పటాన్‌చెరువు, రాజముద్ర న్యూస్ :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని 263 డివిజన్ లో తెల్లాపూర్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మల్లెపల్లి లలిత సోమిరెడ్డి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ పలువురికి క్రిస్మస్ గిఫ్ట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూఎంఐజీ మాజీ అధ్యక్షులు బాలయ్య యాదగిరిరావు ప్రభాకర్ సాగర్ యాదగిరి సత్యనారాయణ దేవేందర్ చారి ఇంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల గ్రామ నూతన సర్పంచ్ తండ మంజులని
# సన్మానించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్యే బీర్ల



**ఆత్మకూర్( ఎం). రాజముద్ర న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పల్లెర్ల గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన తండ మంజుల నర్సింహా గౌడ్ ని ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మహిళా కో-ఆపరేటివ్ ఛైర్పర్సన్ బండ్రు శోభరాణి తండ మంజులని శాలువాతో ఘనంగా సన్మానించి షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ మాట్లాడుతూ నన్ను సన్మానించడం సంతోషంగా ఉంది పల్లెర్ల గ్రామాన్ని అభివృద్ధి చేస్తా గ్రామ ప్రజలందరూ కృషి చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమం లో ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి పాక్స్ చైర్మన్ శేఖర్ రెడ్డి పల్లెర్ల ఉప సర్పంచ్ కనుకుంట్ల సరయ్య మాజీ ఎంపీటీసీ

# ఘనంగా కొడిత్యాల పద్మ పుట్టినరోజు వేడుకలు



**ఆత్మకూరు ఎం రాజముద్ర న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో యాదాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొడిత్యాల పద్మ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి పుట్టినరోజు ఎంతో ఘనంగా తమ స్వగృహంలో జరుపుకున్నారు మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్ మాజీ ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి బంధువులు శ్రేయోభిలాషులు మిత్రులు వారి గృహంలో జరుపుకున్నారు.

# గ్రామ రాజకీయాలకు నిండు ప్రాణం బలి

- తమకు ఓటు వేయలేదని ఇబ్బందులకు గురి చేసిన ఓడిన అభ్యర్థులు
- మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య



**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** గ్రామ రాజకీయాలకు ఒక యువకుడి నిండు ప్రాణం బలైన సంఘటన మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంకర్ పల్లి మండలం పరిధిలోని గోపులారం గ్రామ నివాసి కావలి వెంకటేశం కొడుకు కావలి అనిల్ ముదిరాజ్ (28) ఓడిన అభ్యర్థుల సూటిపోటి మాటలకు, బెదిరింపులకు భయపడి గ్రామంలోని తమ ఇంట్లో బుధవారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని సోదరుడు, సోదరి తీవ్ర దుఃఖంతో ఆరోపణ చేశారు. గోపులారం గ్రామంలో రెండవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థి అయిన చీర సాయి, చింటు, తొంద రవి అనే వ్యక్తులు తమకు ఓటు వేయలేదని తమ తమ్ముడి అయిన అనిల్ ను నీ అంతు చూస్తామని బెదిరించడంతో ఇంట్లోకి వచ్చి తన బాధను అన్న, అక్కతో చెప్పుకొని బాధపడినట్లు వారు తెలిపారు. బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఉరి వేసుకున్నట్లు అక్క వసంత తెలిపింది. తమ తమ్ముడు అనిల్ చావుకు కారణమైన వారిని పోలీసు వారు కఠినంగా శిక్షించి తమకు తగిన న్యాయం చేయాలని వారు బోరున విలపిస్తూ మోకిల పోలీసులను ఆశ్రయించారు. యువకుని మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఒక యువకుడు స్వేచ్ఛగా తనకు ఇష్టం వచ్చిన వారికి ఓటు వేసే హక్కును కూడా వ్యక్తపరచలేని సమాజంలో మనమందరం జీవించడం సిగ్గుచేటని తెలపాలి. గ్రామ రాజకీయాలకు ఒక యువకుడు బలైపోవడం ఆ కుటుంబానికి ఎంతని తీరనిలోటని మనమందరం జాగ్రత్తగా గమనించాల్సిన విషయం. సంఘటన జరిగిన విషయం తెలిసిన వెంటనే మోకిల పోలీసు వారు సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సదాశివపురం గ్రామపంచాయతీ సర్పంచ్
# పాలపాటి సురేష్‌ని సన్మానించిన ఎస్ఐ



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** నేలకొండపల్లి మండల పరిధిలోని సదాశివపురంగ్రామ పంచాయతీకి ఇటీవలజరిగిన ఎన్నికల్లో సర్పంచ్ గావిజయం సాధించిన పాల పాటి సురేష్ బుధవారం మర్యాదపూర్వకంగా నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ సురేష్ ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని. అవసరమైతే మా సహకారం తీసుకోవాలని ఆయన చెప్పారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు కనిపించిన. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని ఆయన సురేష్ కి చెప్పారు. అనంతరం నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్యను సదాశివపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలపాటి సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో ఎర్రయ్య. సర్పంచ్ సురేష్ ని కాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామపంచాయతీకి మండల పరిషత్తులు కి రావాల్సిన నిధులు రాబట్టేందుకు తమ వంతు కృషి చేయాలని. గ్రామంలో తాగునీటి కరెంటు డ్రైనేజీ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆయన సురేష్ కి చెప్పారు. కార్యక్రమంలో సదాశివపురం గ్రామానికి చెందిన నాయకులు బీమాల మరి అన్న. నోసిన లక్ష్మయ్య. ఆలపాటి రమేష్. దుంపల బాలస్వామి. చిర్ర ప్రసాద్. మేళ్లచెరువు వెంకటేశ్వర్లు. దుంపల దేవదానం. తదితరులు పాల్గొన్నారు.



## కుంకుమ అర్చన కోటి సహస్ర దీపారాధన

**ఆత్మకూర్( ఎం). రాజముద్ర న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో తాజా మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా నివాసంలో కుంకుమ అర్చన కోటి సహస్ర దిపారాధన కార్యక్రమం లలిత సహస్ర నామ పారాయణం, తమ స్వగృహంలో ఎంతో ఘనంగా జరుపుకున్నారు అదేవిధంగా ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పెన్సిల్ గుచ్చుకొని విద్యార్థి మృతి

**మృతిపై అనుమానం వ్యక్తం చేస్తున్న విద్యార్థి తల్లిదండ్రులు**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** కూసుమంచి మండలం నాయకన్ గూడెం చందన ప్రైవేట్ స్కూల్లో యూకేజీ చదువుతున్న నాయకన్ గూడెం గ్రామానికి చెందిన మేడారపు ఉపేంద్ర చారి మౌనికల పెద్ద కుమారుడు విహార్ రోజు లాగానే ఈరోజు కూడా స్కూల్ కి వెళ్ళాడు ఇంటర్వెల్ సమయంలో బయటికి ఆడుకోవటానికి వచ్చి శ్వాస నాళానికి గాయం కావడంతో స్కూల్ యాజమాన్యం హుటాహుటిన లోకల్ ఆర్ఎంపీ దగ్గరికి తీసుకువెళ్లి అనంతరం ఖమ్మం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో బాలుడు మృతి చెందాడు దీంతో బాలుడ్ని పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. తల్లి మాత్రం మా బాబు ఎలా చనిపోయాడో మాకు తెలియదు మృతి చెందిన తర్వాత మాకు సమాచారం ఇచ్చారు మా బాబు జేబులో అసలు పెన్సిలే లేదు అంటూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ యాజమాన్యం మాత్రం బాబు జేబులో చేతిలో పెన్సిల్ ఉంది అని అంటున్నారు. కుసుమంచి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులుగా కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి



**ఆత్మకూర్(ఎం) రాజముద్ర న్యూస్ :** ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారి ఆదేశానుసారం ఆత్మకూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా మండలం లోని సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సమావేశమై ఫోరమ్ అధ్యక్షులుగా సర్వపల్లి సర్పంచ్ ఉపేందర్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి ఆదేశాను సారం పనిచేస్తూ రాబోయే కాలంలో సర్పంచ్ ల సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ద సాని సిద్దులు,సర్పంచ్ లు కట్టేకోలా శుశిలా హన్మంత్ గౌడ్,తండా మంజుల నర్సింహా, బండ శ్రీను, చిన్నం బీరప్ప, దయ్యాల మాధవి శ్రీను, నాగుల సత్యనారాయణ, శరగాండ్ల చాలమయ్య, ఆంబోజు ధనమ్మ శంకరయ్య, సోలిపురం యల్లా రెడ్డి, పన్నాల వనజ సత్తి రెడ్డి, ఇంద్రల అంజయ్య, కోసన లక్ష్మమ్మ కిష్టయ్య,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27న పెన్షనర్ల మహాసభను
# జయప్రదం చేయండి

**టిఎపిఆర్పిఏ పాలేరు డివిజన్ అధ్యక్షులు ఏటుకూరి పిలుపు**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** ఈనెల 27న రాజేశ్వరపురం గ్రామంలోజరిగేఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ పాలేరు డివిజన్ ఆరవ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం డివిజన్ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక రావెళ్ల సత్యనారా యణ భవనంలో విలేకరులతో ఆయన మాటా డుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలుఅనుసరిస్తున్న అసమర్థ విధానాల ఫలితంగా అనేక ఏళ్ల తరబడి ఈపీఎస్ 95 పెన్షన్ దారులుతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయనఆవేదన వ్యక్తం చేశారు.



## డిజిటల్ సేవల్లో ప్రతిభ

**వికారాబాద్ జిల్లా ఐటీ సెల్, ఈ-కాప్స్ అధికారులను అభినందించిన ఎస్పీ స్నేహ మెహ్రా**

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ సర్వీసెస్ అడిషనల్ డీజీపీ వి.వి. శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో సి సి టి ఎన్ ఎస్ (వెర్షన్ 1 అండ్ 2) సాఫ్ట్‌వేర్ వినియోగాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, డిజిటల్ సేవలను మరింత చేరువ చేయడంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో జిల్లా ఐటీ హెడ్ కానిస్టేబుల్ ఎం. కేశవులు, పీసీ శివ శంకర్, పరిగి పోలీస్ స్టేషన్ ఈ-కాప్స్ కానిస్టేబుల్ బక్క రెడ్డి, యాలాల పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సందీప్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతికతను అందిపుచ్చుకుని, అంకితభావంతో విధి నిర్వహణ చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అధికారులను ఈ సందర్భంగా కోరారు.

